# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 06 జనవరి 2025 , పేజీలు 05


ప్రభుత్వ ఆసుపత్రి

## పనుల్లో అలసత్వం వద్దు

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**లక్షెటిపేట, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే స్థానిక అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆదివారం మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పర్యవేక్షించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం త్వరితగతులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణంలో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా చూడాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. మూడు మండలాలు ప్రజలకు ఈ ప్రభుత్వాసుపత్రి ఉత్తమమైన సేవలందించే విధంగా అధికారులు పనిచేయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎలాంటి సిబ్బంది కొరత, అన్ని రకాల సదుపాయాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో జ్యుడీషియల్ వర్సెస్

## పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



- విజేత పోలీస్ జట్టుకు ట్రోఫీ అందజేసిన జడ్జీ ముఖేష్

**బెల్లంపల్లి,జనవరి5, సూర్య మేజర్ న్యూస్:**

కేసుల విషయంలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు, అడ్వకేట్‌లు సమయం దొరికినప్పుడు గేమ్స్ ఆడడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చునని బెల్లంపల్లి జడ్జీ జె.ముఖేష్ అన్నారు. అడ్వకేట్‌లు మరియు పోలీసుల మధ్య సానుకూల సంబంధాలు నెలకొల్పే, అలాగే ఒత్తిడిని తగ్గించే ఉద్దేశ్యంతో ఆదివారం బెల్లంపల్లి ఏఎంసీ క్రీడా మైదానంలో జ్యుడీషియల్ వర్సెస్ పోలీస్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో జడ్జీ ముఖేష్ జ్యుడిషియల్ టీమ్‌కు కెప్టెన్‌గా, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోలీస్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించారు. జ్యుడిషియల్ టీమ్ పై పోలీస్ జట్టు విజయం సాధించింది. విజేత అయిన పోలీస్ జట్టుకు ట్రోఫీని జడ్జీ ముఖేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్ టౌన్,రూరల్,తాండూర్ ఇన్‌స్పెక్టర్లు దేవయ్య, అఫ్జలుద్దీన్, కుమారస్వామి, ఎస్సైలతో పాటు అడ్వకేట్‌లు చిప్ప మనోహర్, చేను రవి కుమార్, మాదారి రాకేష్, అనిల్, సుధాకర్, రాజు, జుబైర్, సందీప్, అహ్మద్, సతీష్, రాజేష్, ఆదిత్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన

## నిర్మల్ ఉత్సవాలు





**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆదివారం నిర్మల్ ఉత్సవాల వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం వేడుకలు నేటి నుంచి 7వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్,అదనపు కలెక్టర్లు పరిశీలించారు. పాఠశాలల విద్యార్థులు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, మహిళా స్వయం సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లలోని వస్తువులను పరిశీలించి అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లా చరిత్రను, సంస్కృతి, వారసత్వాన్ని చాటి చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నిర్మల్ మహోత్సవాల కార్యక్రమానికి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికత

## అలవర్చుకోవాలి

-ఎమ్మెల్యే కోవలక్ష్మి

**ఆసిఫాబాద్‌ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. అనంత శ్రీ విభుషిత్ రామానంద చార్య పాదుకదర్శన కార్యక్రమం కరపత్రాలను ఆదివారం తన నివాసంలో నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు.



సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ సమీపంలో ఈ నెల 17న పాదుక దర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కలియుగంలో మానవాళిని ఆధ్యాత్మికత వైపు మళ్లించేందుకు స్వామి నరేంద్ర చార్య మహారాజ్, కానీఫ్ నాథ్ మహారాజ్ లు రామానంద చార్య బోధనలను ప్రజలకు వివరిస్తూ సమాజ హితం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిలీప్ గాయక్వాడ్,బాలాజీ, పండరి చాప్లె, నిరక్షక్ తదితరులు పాల్గొన్నారు.

భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## నూతన సిపిడిసి కార్యవర్గం ఎన్నిక




ఇంధన్ పల్లి అడవుల్లో

## బర్డ్ వాచ్ సక్సెస్

**జన్నారం, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ టైగర్ జోన్, ఇందన్ పల్లి అడవుల్లో ఆదివారం అటవీ అధికారులు నిర్వహించిన బర్డ్ వాచ్ కార్యక్రమంలో పక్షి ప్రేమికులు తమ కెమెరాలలో పక్షులను బంధించుకున్నారు. గనిశెట్టి కుంట, మైసమ్మ కుంట, తదితర ప్రాంతాల్లో పక్షి ప్రేమికులు పర్యటించారు. అడవి అందాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కరీంనగర్, వరంగల్, నిర్మల్, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల నుంచి 15 మంది పక్షి ప్రేమికులు అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ బర్డ్ వాచ్ కార్యక్రమంలో ఇందన్‌పల్లి, జన్నారం రేంజ్ ఆఫీసర్లు కారం శ్రీనివాస్,సుష్మారావు, సెక్షన్ ఆఫీసర్లు రవి, హనుమంతరావు,కృష్ణారావు,బీట్‌ఆఫీసర్లు ఉన్నారు.



## ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన తొలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి

- ఝార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు పెన్షన్ ఇస్తున్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో కూడా పెన్షన్ ఇవ్వాలి.

**బెల్లంపల్లి, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రం కోసం 1969 సంవత్సరంలో ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేసి జైలు శిక్ష అనుభవించిన తొలి దశ తెలంగాణ ఉద్యమకారులని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, జార?ండ్ రాష్ట్రంలో మొదటి దశ ఉద్యమకారులకు పెన్షన్ ఇస్తున్నట్టుగా తెలంగాణ రాష్ట్రంలో మాకు కూడా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు జంజిరాల రాజన్న ఇంటి వద్ద 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నల్లమసామి జాగేటి బాపు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాగేటి బాపు మాట్లాడుతూ తొలి దశ ఉద్యమకారులని గుర్తించి ప్రతి కుటుంబానికి ప్రత్యేకమైన రిజర్వేషన్ తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి కుటుంబంలో ఒకరికి ఇవ్వాలని, జార్ఖండ్ రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన మొదటి దశ ఉద్యమకారులకు పెన్షన్ ఇస్తుంది, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మమ్మల్ని గుర్తించి పెన్షన్ ఇస్తూ ఆర్థికంగా ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాగేటి బాపు, జంజీరాల రాజం, కె ఎం.సత్యనారాయణ, జాంగిర్ పాషా,నలిగొండ సత్యనారాయణ, ఈట మల్లేష్,జెర్రిపోతుల మొగిలి, తోకల లింగయ్య,రెడ్డి రాజం, కీర్తిశేషులైన జంగం కేశవులు, కీర్తిశేషులు కాసర్ల పెద్దలు, కీర్తిశేషులు నూనెటి కొమురయ్య, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సూర్య
సోమవారం 06 జనవరి 2025

## నిబంధనలు అతిక్రమిస్తే
# చర్యలు తప్పవు

### - అంబేద్కర్ సంఘ పట్టణ కమిటీని రద్దు- అంబేద్కర్ మండల కమిటీ అధ్యక్షుడు రాందాస్



**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :**
అంబేద్కర్ యువజన సంఘం నియమ నిబంధనలు అతిక్రమించినందుకు పట్టణ కమిటీని రద్దు చేసినట్లు ఆ సంఘం మండలాధ్యక్షుడు ముల్కల రాందాస్, ప్రధాన కార్యదర్శి భైరం రవి లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత కొన్ని నెలలుగా పట్టణ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తమ పరిధిని విస్మరించి ప్రవర్తించడం బాధాకరమన్నారు. పలుమార్లు ఇప్పటికే నియమ నిబంధనలు పాటించాలని హెచ్చరించినప్పటికీ కూడా తమ విధానాలు మార్చుకోకపోవడంతోనే తప్పనిసరి పరిస్థితుల్లో కమిటీని రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. పట్టణ కమిటీని గతంలో ఏర్పాటు చేసిన క్రమంలోనే నిబంధనల మేరకు పని చేయాలని, అంబేద్కరిజంను కాపాడాలని వారికి స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. హద్దులు దాటి సీనియర్స్ కు విలువ లేకుండా చేయడం, కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే వ్యవహరించడంతో పట్టణ కమిటీని రద్దు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా త్వరలోనే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను కలిసి అసంపూర్తిగా ఉన్నటువంటి అంబేద్కర్ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి సహకరించాలని కోరనున్నట్లు తెలిపారు. అదే విధంగా రాబోయే రోజుల్లో సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రచిస్తున్నామన్నారు. అంబేద్కర్ యువజన సంఘం కోసం అధికారిక వాట్సాప్ గ్రూప్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రద్దు చేసిన పట్టణ కమిటీ లోని సభ్యులను వెసులుబాటును బట్టి మండల కమిటీలోకి తీసుకుంటామన్నారు. ఇకపై ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సంఘం నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పాత విధానంలోనే మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ సభ్యులందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, చిప్పకుర్తి నారాయణ, అవునూరి లచ్చన్న, మాజీ మండలాధ్యక్షుడు దొంత నర్సయ్య, అసాది పురుషోత్తం,బిరుదుల ధర్మయ్య,లింగంపల్లి వెంకటేష్, చొప్పదండి రమేష్,గరిసే రవీందర్, పెండెం సత్తన్న, మినుముల జనార్దన్,చుంచు రమేష్, కలాల రమేష్, గొడిశెల రవీందర్, మంచాల రాయలింగు, ముల్కల రంజిత్, బండి శ్రీనివాస్,గోడిశెల రాజేష్, సురమల్ల ఏసన్న, గుత్తికొండ శ్రీధర్,మామిడి సందీప్,కోడి ప్రేమానందం, మినుముల శాంతి కుమార్,చాతరాజు రమేష్,మాజీ పట్టణ అధ్యక్షులు బోనగిరి కుమార్, బోనగిరి మహేష్,లింగంపెల్లి తిరుపతి,వేముల ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

---

## భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల
# నూతన సిపిడిసి కార్యవర్గం ఎన్నిక

**భైంసా రూరల్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో సహకారం,సహాయ ప్రణాళికలో భాగస్వామ్యం కొరకు శనివారం నూతన సి.పి.డి.సి కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సి.పి.డి.సి చైర్మన్ కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య తెలిపారు.కళాశాల అభివృద్ధిలో,విద్యార్థుల ఉన్నతికై వివిధ రకాలుగా సామాజిక,హార్థిక,రాజకీయ పరంగా ఈ కార్యవర్గం వివిధ సలహాలు సూచనలు చేయడానికి తమ కలశాలకు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.దీనికి అధ్యక్షులుగా డా.నాగేష్,ఉపాధ్యక్షులుగా న్యాయవాది మాధవి,మొసిన్ ఖాన్,ప్రధాన కార్యదర్శిగా పాపిన్ వార్ మనోజ్ కుమార్,సహాయ కార్యదర్శిగా భోస్లే బాజీరావు పటేల్,కోశాధికారిగా తోట సంపత్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా నిఖిల్ చంద్ర,ముజామిళ్ళలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ ఈ కార్యవర్గం రానున్న రెండు సంవత్సరాలు కళాశాల అభివృద్ధికి పనిచేస్తుందని ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి అభినందనలు అందజేశారు.

---

## ఘనంగా ముగిసిన
## శిశుమందిర్ పాఠశాలల విభాగ్ స్థాయి పోటీలు

**భైంసా టౌన్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్ర నిలయం పులేనగర్ పాఠశాల కేంద్రంగా విభాగ్ స్థాయి(నిర్మల్,ఆదిలాబాద్



జిల్లాల) ఖేల్ కూద్ పోటీలు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది .ఈ పోటీలలో 23 పాఠశాలల నుండి సుమారు 500 విద్యార్థులు అనేక పోటీలలో పాల్గొని విజయం సాధించారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విద్యాపీఠం పెద్దలు,పుర ప్రముఖులు,కమిటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.విభాగ్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుదర్శన్ పటేల్,విభాగ్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి,ఆర్ఎస్ఎస్ నిర్మల్ జిల్లా సహా సంఘచాలక్ సాధుల కృష్ణదాస్,విభాగ్ సహా కార్యదర్శి సరుకొండ దామోదర్,శైక్షనిక్ ప్రముఖ్ వేణుమాధవ్,నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎల్.కిషన్,జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్,జిల్లా కార్యకారిణి సభ్యులు పురస్తు గోపాల్ కిషన్, పాఠశాల కమిటీ సభ్యులు,వివిధ శిశుమందిర్ పాఠశాలల ప్రధానచార్యులు,ఉపాధ్యాయులు ఉన్నారు.

---

## డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావును
# కలిసిన కడ్తాల్ గ్రామస్తులు

**సోన్, జనవరి 5 సూర్య మేజర్ న్యూస్:**
సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో సర్వీస్ రోడ్డు విషయమై డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావును ఆదివారం గ్రామస్తులు కలుసుకున్నారు.



44 వ జాతీయ రహదారి వెడల్పులో భాగంగా గ్రామంలో ఫ్లై ఓవర్ నిర్మించారని దీంతో సర్వీస్ రోడ్డు లేకుండా రహదారిని ఏర్పాటు చేశారని వాపోయారు. గతంలో ఉన్న సర్వీస్ రోడ్డును రహదారిలో కలపడం వలన గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఇందులో రాము, భీమన్న, నారాయణ, శ్రీకాంత్, స్వామి, రమేష్, రాజు తదితరులున్నారు.

---

# సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు

**బోథ్, జనవరి 5,సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండల కేంద్రంలోని మేడి శివారం, హనుమాన్ నగర్ రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక రైతులు సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఉమేష్ అక్కడికి వెళ్లి రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి సమస్యను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. దీంతో ఆదివారం ఆయన సొంత నిధులతో గత కొన్నేళ్లుగా బురదమయంగా ఉన్న దారిని బాగు చేయించి మధ్యలో సిమెంటు పైప్ వేయించి, మొరం పోయించి దారిని బాగు చేయించారు. దీంతో గత కొన్నేళ్లుగా రైతన్నలు పడుతున్న సమస్య పరిష్కారం అవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. తాము పడుతున్న సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు రావుల శంకర్, కుమ్మరి రాజు, పుదారి నర్సయ్య, షేర కిషన్, లక్ష్మినారాయణ, చాంద్ పాషా, చంద్రమోహన్, భగవాన్ రెడ్డి,కుమ్మరి పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



---

## ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య సేవలను
# సద్వినియోగం చేసుకోవాలి

### - ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్




**జన్నారం, జనవరి 05, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గెడం నగేష్ అన్నారు. ఆదివారం జన్నారం రాఘవేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మిడిల్ లైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపులో ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్ తో పాటు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లు వేరువేరుగా పాల్గొని ఉచిత వైద్య పరీక్ష కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గెడం నగేష్ మాట్లాడుతూ ప్రజల బాధలను అర్థం చేసుకొని పరిష్కరించే వారిని ప్రజలు ఎప్పుడు మర్చిపోరని అన్నారు. ప్రతి సంవత్సరం గ్రామాలలో అనేకమంది రకరకాల అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మనసున్న మహామూర్తులు ప్రజల బాధలను అర్థం చేసుకొని ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టిన రాఘవేంద్ర ట్రస్ట్ చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్లతో పాటు సభ్యులను నగేష్ అభినందించారు. అనంతరం గెడం నగేష్‌ను శాలువాతో సన్మానించారు.

## మంచి పనులకు రాజకీయాలు అవసరం లేదు-ఎమ్మెల్యే బొజ్జు పటేల్

మంచి పనులకు రాజకీయాలు అవసరం లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. రాఘవేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో జన్నారంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన బొజ్జు పటేల్ ఆసక్తికర మాటలు మాట్లాడి సంచలనం రేపారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టే వారికి ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే పార్టీలని మిగతా రోజుల్లో గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల కష్టాలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ముందుకు సాగే వారిని ఎప్పటికీ ప్రజలు మరిచిపోరని విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. మనసున్న మహామూర్తిలు సమాజంలో కొందరే ఉంటారనీ అందులో రాఘవేంద్ర ట్రస్టు నిర్వాహకులు ఎర్ర చంద్రశేఖర్ లాంటి వారని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో రకరకాల వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి వైద్యులు వచ్చి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేసి, భోజన వసతి కల్పించడం లాంటి కార్యక్రమం చేపట్టి ప్రజల నాడిలో నిలిచిపోవడం సంతోషకరమన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్, బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, కొంతం శంకరయ్య, బద్రి నాయక్, రియాజుద్దీన్, ఎర్ర సంపత్, ఎర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకి

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో జిల్లా కమిటీ

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలోనూతన సంవత్సరము 2025 ను పురస్కరించుకొని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి,పుష్ప గుచ్ఛం ఇచ్చి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉద్యోగులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారని టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు



గడియారం అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి శ్రీ పొన్న వంల్లయ్య,అసోని యేంట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు,జిల్లా ఉపాధ్యక్షులు తిరంవతి,నంయ్ంక్త కార్యదర్శులు సునీత,ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రావణ్,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,చెన్నూర్ యూనిట్ కార్యదర్శి వేణు గోపాల్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కుమార్,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

### రైతును రాజు చేయడమే లక్ష్యంగా

# ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** రైతన్న సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం



ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి వద్ద గల సదర్మట్ కెనాల్ ద్వారా దిగువన యాసంగి పంట సాగుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామన్నారు. రైతు సంక్షేమాన్ని కోరే ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. సధర్మాట్ కెనాల్ ను అభివృద్ధి పర్చి రైతుకు మేలు చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులెవరు దిగులు చెందకుండా అధికారుల సూచనల మేరకు పంటలను పండించాలని సూచించారు. ప్రతి పంటకు నీరందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు షాక్

**- మూడు మండలలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు**

**కాంగ్రెస్‌లో చేరిక**

**జైనూర్ ,జనవరి 5, మేజర్ సూర్య న్యూస్**

ఆసిఫాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ కు షాక్ జైనూర్, సిర్పూర్-యు, లింగాపూర్, మూడు మండలాల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరరూ, ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్వప్రసాద్ నివాసంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్యానల్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు వీరికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో జైనూర్ మండల బిఆర్ ఎస్ ముఖ్య నాయకులు మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, మెస్రం అంబాజి, జన్నవార్ పవన్ కుమార్, పేందుర్ లచ్చు,ఆత్రం దత్తు, లింగాపూర్ మండల ముఖ్యనాయకులు ఆత్రం అనిల్ కుమార్, ఆడే ఆత్మారామ్, షేక్ సలీమ్, జాధవ్ నాను,. సిర్పూర్-యు ముఖ్య నాయకులు ఆత్రం ప్రకాష్, ఆత్రం జాలిమ్ షా, ఆత్రం వీణబాయీ, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ముఖీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంద్ర షేకు, తదితరులు ఉన్నారు.



### రైతన్నల అభివృద్ధికి

# ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తోంది

**- ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్**

**కడెం,జనవరి 5, సూర్య మేజర్ న్యూస్ :** రైతన్న మేలుకోరే ఏకైక ప్రభుత్వం తమదని,అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ



శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం కడెం మండలంలోని కడెం ప్రాజెక్ట్ దిగువన రబీ పంట సాగు చేసే రైతుల వ్యవసాయ పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం 9 కోట్ల46 లక్షలు మంజూరు చేసిందని, పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకోని పూడికతితకు పూనుకుందని తెలిపారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ ను గాలికి వొదిలేసిందని మండిపడ్డారు. వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రాజెక్టుకు పునర్ వైభవం తీసుకోచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కడెం ప్రాజెక్ట్ మళ్ళీ పూర్వవైభవం సంతరించుకుందని, ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. యాసంగి పంట పండించే రైతులు నీటిని పొదుపుగా వాడాలని సూచించారు.17వేల ఎకరాలకు నిరందుతుందని, సకాలంలో పంటలను పండించాలన్నారు. త్వరలో రైతు భరోసా పథకం కింద 12వేల రూపాయలు అందిస్తామని తెలిపారు. సాగు రైతులతో పాటు కౌలు రైతులకు సైతం ప్రభుత్వం చేయూత నందించనుందని పేర్కొన్నారు. కొందరు మూరు?లు రైతులను తప్పుద్రోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పొద్దుటూరి సతీష్ రెడ్డి, మూస్కు రాజు గోళ్ళ వెంకటేష్ దుర్గం రాజేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వనాలను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మారుస్తాం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నేరడిగొండ, జనవరి5 ,సూర్య మేజర్ న్యూస్**

గుట్ట కొండ ప్రాంతాల్లో వాకింగ్ ట్రాక్ తోపాటు టవర్ ఏర్పాటు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం రోజున మండలంలోని వడూర్ అటవీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వనదర్శిని కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అటవీ అధికారులు ముందుగా ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. హరితవనంలో మొక్కలు నాటారు. గ్రాస్ ల్యాండ్ లో పిటి (నీటి కుంట) ను కాలినడకన అధికారులు నాయకులతో కలిసి పరిశీలించారు. పార్డి గ్రామానికి చెందిన చిరుతపులి దాడిలో గాయపడ్డ చందర్ మహరాజ్ కి నష్టపరిహారంగా రూ.31వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీశాఖ వడూర్ గుట్టపైన ఉన్న అటవీ ప్రాంతంలో వాకింగ్ ట్రాక్ తోపాటు టవర్ ఏర్పాటు చేయాలని,ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అటవీ జంతువులు పాడుచేసిన పొలాల.రైతులకు నష్టపరిహారం అందించాలని,అటవీ ప్రాంతంను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మారుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీటీసీ రాథోడ్ సజన్ అటవీ అధికారులు ఎఫ్ఆర్ఓ గణేష్ ఎఫ్ బిఓలు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.








# మాలి సంఘ ఎన్నికలనామినేషన్ స్వీకరణ

**కౌటాల,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని మాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మాలి సంఘ ఎన్నికల కమిటీ సభ్యులకు ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆదే వసంత్ రావు కౌటాల మండల ఎన్నికల కమిటీ సభ్యునిగా ఉన్న మోర్లె పాండురంగ్‌కి ఎన్నికల నామినేషన్ సమర్పించారు.ఆదే వసంత్ రావు మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంలోని మాలి కులస్తులంతా ఏకతాటిపైకి వచ్చి జరగబోయే మాలిసంఘ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నామినేషన్ వేసినాను నన్ను దీవించి నేను చేసిన కార్యక్రమాలను చూసి నన్ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గెలిపించాలని.ఆదే వసంత్ రావు కోరారు .ఈ కార్యక్రమంలో గంగారాం,శ్రీనివాస్,రాము,తదితరులు పాల్గొన్నారు

# ఐఎన్టీయూసీ తోనే ఎస్టిపిపి కార్మికులకు న్యాయం జరుగుతుంది

**- అధ్యక్షుడు పేరం రమేష్**

**మంచిర్యాల ( జైపూర్ ),సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ,రెగ్యులర్ ఉద్యోగులకు కేవలం ఐఎన్టీయూసీ తోనే వారి యొక్క హక్కుల సాధన సాధ్యమవుతుందని, సమాన పనికి సమాన వేతనం పొందవచ్చని ఆదివారం రోజున జైపూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు పేరు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా





ఆయన యూనియన్ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. భూనిర్వాసితులకు రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వాలని కార్మికులు అందరికీ పని చేసే ప్రదేశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశ సింగరేణి చరిత్రలోనే కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనక్ ప్రసాద్ నాయకత్వంలో దసరాకి ఎస్ టి పి లో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు 5000 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందని, ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని కార్మికులకు తెలియజేశారు. పనిచేసే యూనియన్‌కు మాత్రమే కార్మికులకు అండగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఎస్టిపిపిలో క్యాంటీన్ నిర్వహణ సరిగ్గా లేదని కార్మికులకు పెట్టే అల్పాహారం భోజనాలు నాణ్యతగా లేవని దానిని వెంటనే రద్దుచేసి భూ నిర్వాసితులకు క్యాంటీన్ బాధ్యతలు అప్ప చెప్పాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎలుకల రమేష్, జనరల్ సెక్రెటరీ కృష్ణ ,ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి రాజిరెడ్డి,ఇతర నాయకులు నరేష్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

## - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

కలిసికట్టుగా రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం జన్నారం మండలం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతన్నలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త క్షేత్రస్థాయిలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజాసేవ చేయడమంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని అప్పుడే పార్టీ గుర్తించి పదవులు పొందడానికి అవకాశం ఉంటుందని ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా



కాపాడుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాలకవర్గ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ ఫసియుల్లా, రేగుంట ప్రదీప్, ముత్యం రాజన్న, భీనవేని రాజన్న, అంబటిపల్లి నరసయ్య, బెడద సత్తన్న, లకావత్ తిరుపతి, పూనం సోనే రావు, గర్వ్వందుల సత్య గౌడ్, పులి శెట్టి లావణ్య, ఎల్ల లావణ్య, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, ప్రభాత సమాచారం ఎడిటర్ సయ్యద్ కరీం తదితరులు పాల్గొన్నారు.

---

వెజ్ బిర్యాని ఆర్డర్ చేస్తే..

# చికెన్ బొక్క ఫ్రీ.. ఫ్రీ.... ఫ్రీ..ఫ్రీ..

**- ఎక్కడో కాదు...మన కాగజ్‌నగర్‌లో**
**- నాన్ వెజ్ తినే వాళ్ళకైతే లక్కీ బొక్క అనుకుని లొట్టలేసుకుని తింటరు - అదే ప్యూర్ వెజిటేరియన్స్ అయితే - వాళ్ళ పరిస్థితి ఏంటి..?**

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తా సమీపంలోని న్యూ స్వాగత్ హోటల్‌లో భోజనం చేద్దామని ఓ బ్రాహ్మణ యువకుడు, మరో మిత్రుడు వెజ్ బిర్యాని ఆర్డర్ చేశారు. సగం తిన్నాక చూస్తే అందులో చికెన్ బొక్క కనిపించింది... ఇదేంటి అని వేయిటర్‌ను, యజమానిని పిలిచి అడిగితే వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమాధానం ఇచ్చారు.



### వాళ్ళు చెప్పే సమాధానం వింటే దిమ్మ తిరిగిపోతుంది..

హోటల్‌లలో ప్యూర్ వెజ్ బిర్యాని ఎక్కడ దొరుకుతుంది. అంతా కల్తీనే... బొక్కలు వస్తయ్ ముక్కలు వస్తయ్ అంటూ దురుసుగా సమాధానం ఇవ్వడంతో సదరు యువకులు ఆశ్చర్యపోయారు. ఇద్దరు యువకులు తమ మిత్రులను పిలిచేసరికి కౌంటర్ మీద ఉన్న వ్యక్తి, వెయిటర్లు అక్కడి నుండి జారుకున్నారు. శ్రీనివాస్ అనే వ్యక్తి న్యూ స్వాగత్ హోటల్ పేరుతో రాజీవ్ చౌక్‌లో తన హోటల్ ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నాడు.మరో బ్రాంచ్ సైతం ఏర్పాటు చేసి బిజీ కావడంతో సాయి రెడ్డి అనే మరో పార్టనర్‌ను పెట్టుకున్నాడు.అయితే ఈ హోటల్‌లో నాసిరకం తిండి, వంటకాలు అమ్మడం ఆనవాయితిగా మారింది. ఈ హోటల్‌ను రాత్రి ఒంటి గంట వరకు నడిపిస్తున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయి.ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్న హోటళ్ళపై ఆహార తనిఖీ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


---

## కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి

### - బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్

**బోథ్, జనవరి 5,సూర్య మేజర్ న్యూస్**

ఏఐసీసీ ఆధ్వర్యంలో సోమవారం అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో జరిగే సమీక్ష సమావేశంను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ గెలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి



తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి దీపదాస్ మున్షి,ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్,టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క,టీపీసీసీ సెక్రెటరీ సత్తు మల్లేష్,ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్,ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోగల అన్ని నియోజకవర్గాల ఇన్చార్జులు పాల్గొనన్నున్నారని అన్నారు.కావున,నియోజకవర్గంలో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సేవ దళ్లై,యూవజన కాంగ్రెస్, ఎన్. ఎస్.యు.ఐ, ఫిషరీస్, వికలాంగుల, మహిళ, కిసాన్ కాంగ్రెస్, ఐఎన్‌టియుసి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, బూత్ లెవెల్ అధ్యక్షులు అందరూ పాల్గొని అదిలాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## క్రికెట్ అకాడమీలో మొదటి బ్యాచ్‌ను ప్రారంభించిన ఎసిపి రవికుమార్


**బెల్లంపల్లి, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీలో మొదటి బ్యాచ్ శిక్షణను బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ బ్యాచ్ లో 15 మంది శిక్షణ పొందడానికి చేరారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ జక్కుల శ్వేత, ఎసిపి రవికుమార్,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి మాట్లాడుతూ క్రికెట్ అకాడమీ వల్ల క్రీడాకారులు మరింత రాణించాడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. మొదటి బ్యాచ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.క్రికెట్ అకాడమికీ తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, లయన్స్ క్లబ్ సభ్యులు రాజమల్లు, అకాడమీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేష్, అకాడమీ సభ్యులు పైడిమల్ల నర్సింగ్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి శ్రావణ్‌కు సాహిత్య అకాడమీలో జాతీయ పురస్కారం

**మందమర్రి, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలో పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు సామాజిక సేవలో తరించినందుకుగాను దాసరి శ్రావణ్ కుమార్ కు బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ లో అతిరథుల సమక్షంలో భారత దేశంలోనే సాహిత్య గౌరవప్రదమైన జాతీయ పురస్కారాన్ని దక్కించుకున్నాడు. ఆదివారం హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో



నిర్వహించినటువంటి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లాల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లాల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేట వివిధ విభాగాల్లో సేవ చేస్తున్న ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవలకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు, ఈ అవార్డులను అందజేసినట్లు తెలిపారు. అవార్డు గ్రహీత దాసరి శ్రావణ్ కుమార్ మందమర్రి పోలీస్ స్టేషన్లో ఓంగార్డ్ గా విధులు నిర్వహిస్తూనే పట్టణంలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తమ వంతు సామాజిక బాధ్యతలను నిర్వహించారు. వీరి సేవలను గుర్తించి సాహిత్య అకాడమీ వారు గౌరవ పురస్కారాన్ని అందజేశారు. శ్రావణ్ కు అవార్డు రావడం పట్ల పలువురు ప్రశంసలు కురిపించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు నల్లాల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎం గౌతం, రాష్ట్ర కమిటీ సభ్యులు బదే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ కార్మిక సీనియర్ నాయకుడు కామ్రేడ్. లక్ష్మరెడ్డి ఫార్ధివ దేహానికి ఘనంగా నివాళులు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్.**

కరీంనగర్ లో మరణించిన సిపిఐ పార్టీ కార్మిక నాయకుడు కామ్రేడ్. లక్ష్మరెడ్డి ఫార్ధివ దేహం పైన భారత కమ్యూనిస్ట్ పార్టీ జండాను ఉంచి నివాళులు అర్పించి సభ్యులకు ప్రగడ సానుభూతి సంతాపం వ్యక్తం చేసి అంతిమ యాత్ర లో పాల్గొన్న సింగరేణి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు. వాసిరెడ్డి. సీతారామయ్య, కేంద్ర కార్యదర్శి. ఎండి. అక్బర్ అలీ, మంచిర్యాల జిల్లా. వైస్. ప్రెసిడెంట్. మిట్టపల్లి. పౌల్ మందమర్రి. ఏరియా వైస్. ప్రెసిడెంట్. ఇప్పకాయల. లింగయ్య. సిపిఐ పార్టీ చైతన్య నగర్ సెక్రటరీ. కె .దేవానందం, మిట్టపల్లి. కిష్టపర్ నవీన్ పాల్గొనడం జరిగింది.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాధితునికి ఆర్థిక సాయం

**మందమర్రి, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన లాల్ మొహమ్మద్ గొంతు సమస్యతో, ఆర్థిక సమస్యలతో బాధ పడుతుండగా విషయం తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సభ్యులు ఆర్థిక సాయం అందించి మొహమ్మద్ కు బాసటగా నిలిచారు. ఆదివారం లాల్ మొహమ్మద్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజిమొద్దీన్ మాట్లాడుతూ బాధితుడు గత కొంత కాలంగా గొంతు సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానికులు సంస్థ సభ్యుల దృష్టికి తీసుకురాగ వెంటనే సొసైటీ సభ్యుల సహాయ సహకారాలతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు. మన సంపాదనలో కొంత భాగం పేదవారికి ఖర్చు పెట్టాలని, అన్ని మతాల వారిని ఆదుకోవాలని, ఎప్పుడైతే నిరుపేదలకు ఆకలి తీరుస్తామో అప్పుడే మనం సరైన జీవన విధానం చూపుతుందని అన్నారు. అలాగే పట్టణంలోని పలు కాలనీల ప్రజలు తమ పరిసరాలలో ఉన్న నిరుపేదలకు ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే సంస్థ దృష్టికి తీసుకువస్తే వారికి అండగా నిలిచి సంస్థ తరపున సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభు దేవ్, పట్టణ అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్, గాండ్ల సంజీవ్, రాజు, ఉదారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ ఉత్సవాలలో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు






**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేశ్,నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్మల్ ఉత్సవాలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలందరికి భాగస్వామ్యంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన పలువురు



కళాకారులు,విద్యార్థులచే ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా చరిత్రకు సంబంధించిన వివరాలను ప్రొఫెసర్ డా. మురళి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్,ఎస్పీ,ఎంపీ, శాసనసభ్యులు,అదరపు కలెక్టర్లు, అధికారులు,తదితరులు సందర్శించారు. అనంతరం ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్, శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డిలు, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్,ఇతరఅధికారులు, ప్రజా ప్రతినిధులు, సందర్శకులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో వాసవి క్లబ్ నూతన
# కార్యవర్గం ఎన్నిక

**బెల్లంపల్లి,జనవరి 5,సూర్య మెజర్ న్యూస్:**

వాసవి క్లబ్ తాండూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగినది. వాసవి క్లబ్ తాండూర్ నూతన అధ్యక్షులుగా మైలారపు మధుసూదన్, కార్యదర్శిగా కాసనగొట్టు మని కృష్ణ, కోశాధికారిగా రాచకొండ మహేష్ లను ఎన్నుకున్నట్లు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ స్టార్ కే సి జి ఎఫ్ కేశెట్టి సంతోష్ కుమార్ తెలిపారు. ఆదివారం మంథని కేంద్రంలోని నృసింహ శివకిరణ్ గార్డెన్స్‌లో జరిగిన వాసవి క్లబ్స్ వి 107 ఏ జిల్లా ప్రమాణ స్వీకారంలో భాగంగా తాండూర్ మండల కార్యవర్గం




ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్, జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్, జిల్లా నాయకులు కాసం భాస్కర్, మైలరపు అక్షయ, తదితరులు పాల్గొన్నారు.

## కలంస్నేహం ఆధ్వర్యంలో
## కాలసూచి ఆవిష్కరణ,
# ముగ్గుల పోటీ నిర్వహణ

**నిర్మల్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

కలం స్నేహం సంగీత,సాహిత్య,సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్వర్యంలో ముఖ్య అతిథి నిర్మల్ గ్రామీణ సి.ఐ శ్రీ రామకృష్ణ చేతుల మీదుగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవరకోట ఆలయప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు తెరవే అధ్యక్షులు నేరెళ్ళ హనుమంతు,కంటి వైద్యులు ఉప్పు కృష్ణంరాజు,నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్యక్షురాలు దేవి ప్రియ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కడారి దశరథ్,కొండూరు



పోతన్న,ఉపాధ్యక్షులు శ్యామల రాణి,విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు పతికె రాజెందర్, జిల్లా కార్యదర్శి మూర్తి ప్రభాకర్,ముగ్గుల పోటీలో పాల్గొన్న సభ్యులు వాణి శ్రీ,స్నేహ,వర్ష,కవిత, గాయత్రి,ప్రణవ, గాయనీ గాయకులు తోట గంగాధర్,రాజ్ కుమార్, రవికాంత్, నారాయణ కవులు, కవయిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో జ్యుడీషియల్ ,
# పోలీసుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్



**బెల్లంపల్లి, జనవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి మైదానంలో జ్యుడీషియల్ మరియు పోలీసుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ క్రికెట్ మ్యాచ్‌లో జస్టిస్ జే.ముఖేష్, జె ఎఫ్ సి ఎం బెల్లంపల్లి జ్యుడిషియల్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించగా, బెల్లంపల్లి జెసిపి ఏ.రవి కుమార్ పోలీస్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించారు. జ్యుడీషియల్ టీమ్‌లో అడ్వకేట్ లు చిప్ప మనోహర్, చేను రవి, మాదారి రాకేష్, అనిల్, సుధాకర్, రాజు, జుబైర్, సందీప్, అహ్మద్, సతీష్, రాజేష్, ఆదిత్య లు పాల్గొన్నారు. పోలీసు టీమ్ తరపున దేవయ్య ఇన్స్పెక్టర్ బెల్లంపల్లి 1 టౌన్, అఫ్జలుద్దీన్ సీఐ బెల్లంపల్లి రూరల్, కుమారస్వామి సీఐ తాండూరు మరియు బెల్లంపల్లి సబ్ డివిజన్‌కు చెందిన ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ మ్యాచ్‌లో పోలీసు జట్టు విజయం సాధించింది. జె ఎఫ్ సి ఎం బెల్లంపల్లి ముఖేష్ పోలీసు టీమ్‌ను అభినందించి ట్రోఫీని అందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో
# ఘనంగా భగవాన్ ధన్వంతరి జయంతి

**తానూర్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం బొరిగాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య దేవత ధనవంతరి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల



ప్రధానోపాధ్యాయులు శంకర్ ధనవంతరి చిత్రపటానికి పూజా నిర్వహించారు. అనంతరం గురుకృపా కళాశాల విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత,యోగ ఆసనాలు,రోడ్డు భద్రత వారోత్సవాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,పాఠశాల ఉపాధ్యాయులు టి.శ్రీనివాస్, భోజరం, నారాయణ రెడ్డి,రవి కిరణ్,విట్టల్,సౌమ్య,కృష్ణవేణి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఉత్సవాల్లో వంటకాలతో అదరగొట్టిన మాటేగాం గ్రామ డ్వాక్రా సంఘం సభ్యులు

**భైంసా రూరల్,జనవరి 05,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన నిర్మల్ ఉత్సవాల్లో భాగంగా బైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘం మహిళలు జొన్న రొట్టె రుచిని ఉత్సవాల్లో పాల్గొన్న అధికారులకు, ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పిడి అధికారిని రుచికరంగా చేసిన జొన్న రొట్టెలను తిని సంఘం సభ్యులను అభినందించారు. మాటేగాం గ్రామ వివో హన్మాండ్లు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు సంఘం మహిళలు నిర్మల్ ఉత్సవాల్లో పాల్గొని తమ వంటకాల రుచిని అధికారులకు, అనాధికారులకు తెలియజేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

